# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 43 | విశాఖపట్నం | 13-11-2025 గురువారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 43 | VISAKHAPATNAM | 13-11-2025 THURSDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934




# రైతులను పిశాచులుగా పీక్కుతింటున్న రెవెన్యూ రాబందులు

- ఏసీబీ దాడులతో దేవరాపల్లి మండల రెవెన్యూ లో తవ్వేకొద్దీ బయటపడుతున్న అవినీతి
- దేవరాపల్లి రెవెన్యూ పై ఏసీబీ అధికారులకు వందల కొలది ఫిర్యాదులు?
- వీఆర్వో సూర్యనారాయణ అక్రమ ఆస్తులు బయటపడుతున్నట్టు తెలుస్తూ ఉంది!
- భీమిలిలో విఆర్ఓగా పనిచేసినప్పుడు అనేక అక్రమాలు చేసినట్టు ఆరోపణలు
- ఉదయం నాలుగు గంటల వరకు ఏసీబీ అధికారులు దేవరాపల్లి ఎమ్మార్వో ఆఫీస్‌లో తనిఖీలు
- దేవరాపల్లి మండల వీఆర్వోలులో అత్యధిక అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు ఆరోపణలు
- చింతలపూడి పంచాయతీ రెవిన్యూ లో ఎమ్మార్వో దగ్గర నుండి విఆర్ఓ వరకు ఆస్తులు ఉన్నట్టు అనుమానాలు?
- రెవిన్యూకు ఆక్రమాలకు అడ్డగా దేవరాపల్లి మండలం
- 35000 జీతం తీసుకున్న విఆర్ఓకి 40 లక్షల కారు అంట
- తవ్వేకొలది బయటకు వస్తున్న భయంకరమైన విఆర్ఓ అవినీతి అక్రమాలు

(పతాకం మేజర్ న్యూస్)

**అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండల రెవెన్యూలో అనేక అవినీతి ఆరోపణలు ఉన్నట్టు వార్తలు హల్చల్ చేస్తున్నాయి దీంతోపాటు నిన్న సాయంత్రం వీఆర్వో సూర్యనారాయణ ఏసీబీ అధికారులకు 20,000 లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయాడు వీఆర్వో అయితే ఈ సందర్భంలో ఈరోజు ఉదయం నాలుగు గంటల వరకు ఏసీబీ అధికారులు ఎమ్మార్వో ఆఫీస్ లో కూర్చుని అనేకమైన సంచలమైన విషయాలు బయటకు వచ్చినట్టు తెలుస్తోంది.**

మొత్తం సిస్టమ్స్ నుంచి హార్డ్ డిస్కు అనేకమైనటువంటి రికార్డులు స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తుంది... భయంకరమైన అవినీతి బయటపడినట్లు తెలుస్తుంది అవినీతి ఆరోపణలూతో అడ్డంగా దొరికిపోయిన వీఆర్వో సూర్యనారాయణ అనేకమైన అక్రమ ఆస్తులు కూడబెట్టుకున్నట్టు బయట పడినట్టు ఏసీబీకి అధికారులు తనిఖీల్లో తెలుస్తుంది. 35000వేలు జీతం తీసుకుంటున్న విఆర్ఓకి 40 లక్షల కారు ఎలా వచ్చిందని ఆరా తీశారని తెలిసింది, భీమిలి లో విఆర్ఓగా పని చేసినప్పుడు అనేక అక్రమాలు అవినీతి చేసినట్టు వినికిడి, భారీగా ఆస్తులు కూడబెట్టుకున్నట్టు ఒక దేవరాపల్లి మండలంలోని ఎకరాలుకు ఎకరాలు కొన్నారు అని ఆరోపణలు వస్తున్నాయి. విఆర్వోలులో అవినీతికి అడ్డాగా, అక్రమాలు చేయటంలో, రైతుల్ని రాబంధులుగా, పిచాచులులాగా పీకుకు తినటంలో రెవెన్యూ అధికారులు దిట్ట అంట, ఒక దేవరాపల్లి మండలంలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవటానికి ముఖ్యంగా వీఆర్వోలు సర్వేలు పాత్ర ఎక్కువగా ఉందని అవినీతి రాజకీయ నాయకులకు అండగా ఉండి అవినీతికి పాల్పడుతున్న వీఆర్వోలు సూత్రధారులుగా పాత్రధారులుగా సర్వేర్లు,దీనికి అధ్యలు బాధ్యులుగా చోటా నాయకులు ఏం చెప్పితే అది చేయటం వీఆర్వోలు, సర్వేల అధికారుల వరకు గుట్టు చప్పుడు కాకుండా పంపకాలు చేస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి వీళ్ళు చేస్తున్న పనికిమాలిన పనులకి రైతులు ప్రజలు నలిగిపోతున్నారు, నిజమైన రైతులకు అన్యాయం చేస్తున్నారు, ఒక విఆర్ఓ సూర్యనారాయణ అవినీతికి కేర్ అఫ్ ఆడ్రెస్ గా దేవరాపల్లి మండలంలో మండలం మెజిస్ట్రేట్ లాగా పోజులు ఇస్తారని ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మార్వో అధికారిగా ఫీలవుతారని రైతుల నుంచి ఆ నోట ఇనోట వస్తున్నటువంటి మాటలు దేవరాపల్లి రెవెన్యూలో అత్యంత అవినీతిపరుడని ప్రజలు వాపోతున్నారు.

2029 నాటికి ప్రతి పేదవాడికీ

## ఇల్లు అప్పగిస్తాం: చంద్రబాబు



**అన్నమయ్య జిల్లా, పతాకం న్యూస్:** రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని నిరుపేద అనేవారే ఉండకూడదని, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదని, అదొక గౌరవం, భద్రత, భవిష్యత్తుకు చిరునామా అని ఆయన అభివర్ణించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో బుధవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన అనంతరం ఏర్పాటు చేసిన ఈ సభలో ఆయన కీలక ప్రకటనలు చేశారు. గత ఐదేళ్ల పాలనలో గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేకపోగా, కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు పక్కా ఇళ్లు కట్టించలేదు. గుడిసెలు గాలొస్తే కొట్టుకుపోయేవి. కానీ పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలని ఆలోచించిన మహానుభావుడు ఎన్టీఆర్. కూడు, గూడు, గుడ్డ నినాదంతోనే టీడీపీ పుట్టింది. మేం 2014-19 మధ్య 8 లక్షల ఇళ్లు కట్టిస్తే, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4.73 లక్షల ఇళ్లను రద్దు చేసింది. సొంతంగా ఇల్లు కట్టుకున్న 2.73 లక్షల మందికి ఇవ్వాల్సిన రూ.900 కోట్లు ఎగ్గొట్టారు. ఆ బకాయిలను మా ప్రభుత్వం చెల్లిస్తుంది" అని హామీ ఇచ్చారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు తాము ఇస్తే, గత పాలకులు పట్టణాల్లో సెంటు, గ్రామాల్లో (తరువాయి 2వ పేజీలో)



ఎర్రకోట పేలుడు బాధితులను

**పరామర్శించిన మోదీ**

2లో



**ఢిల్లీ పేలుళ్లపై దర్యాప్తు ముమ్మరం**

7లో

మాజీ సర్పంచ్ భర్త టీడీపీ నేత బండారు నరసింహనాయుడు

## అరెస్టు.. 14 రోజుల రిమాండ్

- గత సంవత్సరం నుంచి ప్రజలను భయభ్రాంతుల చేస్తున్న నరసింహనాయుడు
- టిడిపి పార్టీని అడ్డం పెట్టుకొని భూ కబ్జాలుకు పాల్పడిన సర్పంచ్ భర్త బండారు
- రికార్డులు తారుమారు చేసే ఐదు కోట్ల రుణం పొందిన నరసింహనాయుడు
- ఐదు బ్యాంకులకు టోకోరా పెట్టినట్టు సమాచారం!
- పేద ప్రజలు, రైతులపై తిరుగుబడటం,కొట్టడం నరసింహనాయుడు చరిత్ర ఇది



**మాడుగుల, పతాకం న్యూస్:** మాడుగుల నియోజకవర్గం కోటపాడు మండలంలో కింతాడ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ భర్త టీడీపీ నేత బండారు నరసింహనాయుడుని అరెస్టు చేసి కోర్టుకు తరలించిన కోటపాడు పోలీసులు గత సెప్టెంబర్ నెలలో కింతాడ గ్రామానికి చెందిన బండారు నాయుడు అనే వ్యక్తి తన కొండ బంజర భూమి స్థలం వివాదంలో సంబంధించిన భూమి ఇష్యూపై స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినారు. ఆ సమయంలో ఎందుకు నా మీద ఫిర్యాదు చేశావు అని బండారు నరసింహనాయుడు, భూముగల యజమాని మధ్య గొడవ జరిగింది ఆ సమయంలో కర్రతో దాడి చేయడంతో ఫిర్యాదుదారుడికి కాలులో గాయమై ఫ్యాక్చర్ అయినట్టు (తరువాయి 2వ పేజీలో)

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## దిగ్భ్రాంతికరం

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు దిగ్భ్రాంతికరం. 13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. తమ పనుల్లో తలమునకలై ఉన్న అనేకమంది ఏం జరిగిందో తెలుసుకునేలోపే తమ చుట్టూ శరీర అవయవాలు తెగిపడి ప్రాణాలు కోల్పోవడమో, క్షతగాత్రులై హాహాకారాలు చేస్తూ పడిపోవడమో, అత్యంత భీతావహంగా ఆ ప్రాంతమంతా మారిపోయింది. భారీ విస్ఫోటనంతో భయపడి పరిగెడుతున్న తమపై మృతుల శరీర భాగాలు ఎగిరిపడ్డాయని, సెకన్లలోనే ఎర్రని పొగ ఆకాశమంతా కమ్మేసిందని, కిలోమీటర్ల మేర శబ్దం వినిపించిందన్న ప్రత్యక్ష సాక్షుల కథనాలు అందరినీ బాధిస్తాయి. ఈ ఘటనలో మరణించిన వారి, చావుబతుకుల మధ్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పడుతున్న క్షోభ హృదయవిదారకం. మృతుల శరీర భాగాలను గుర్తులు లేదా ఆభరణాలను బట్టి గుర్తించాల్సిన దుస్థితి ఏర్పడటం ఎంతటి విషాదం! ఇంతటి అమానుష కాండను దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందే. గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి. తాను ముందస్తు హెచ్చరికలు చేసినా, కేంద్రంలోని హెూం మంత్రిత్వశాఖ రోడ్డు మార్గంలో పంపించడం వల్లే జవాన్లు ప్రాణాలు కోల్పోయారని అప్పటి జమ్ముకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తరువాత మళ్లీ కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి రావడానికి ఈ ఘటన అనంతరం సాగిన విద్వేష ప్రచారం ఉపయోగపడిందనేది విశ్లేషకుల భావన. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కేంద్రం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. మతపరమైన విభజన రగిలించడానికే ఉగ్రఘాతుకం జరిగిందని 'పహల్గాం' అనంతరం విదేశాంగ కార్యదర్శి ప్రకటించారు. ఆ తరువాత దేశంలో సంఘ్ శ్రేణులు చేసిన ప్రచారం అనేక చోట్ల ఒక మతస్తులపై దాడికి కారణమవడం గర్హనీయం. అన్ని మతాలు శాంతి, అహింసను ప్రబోధించేవే. కాలం చెల్లిన భావజాలాన్ని మెదళ్లలో నింపి, అధికారానికి నిచ్చెనమెట్లుగా విద్వేషాన్ని వాడుకుని, కార్పొరేట్లకు వనరులను కట్టబెట్టే నయా ఉదారవాద విధానాలు ఉగ్రవాదానికి అండదండలందించేవే. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా 2,900 కిలోల భారీ పేలుడు పదార్థాలను మూడు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకుని, ముగ్గురు వైద్యులుసహా ఎనిమిదిమందిని అరెస్టు చేసిన తరువాత రోజే ఢిల్లీలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఇటువంటి నెట్‌వర్క్‌లు వేళ్లూనుకోవడం ఆందోళనకరం. పేలుడు పదార్థాలు, ఉగ్రవాద స్థావరాల లోగుట్టును ఛేదించడం ప్రభుత్వ కర్తవ్యం. హస్తినలో విస్ఫోటానికి ఆత్మాహుతి బాంబర్ కారణమని, అదే కారులో మరొకరు ఉన్నారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ పాలనా వైఫల్యం తప్ప వేరొకటి కాదు కదా! ఢిల్లీలో శాంతిభద్రతల బాధ్యత కేంద్ర హెూం మంత్రిత్వశాఖదే. కనుక సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యత వారిదే.

ఏ దేశమైనా ప్రగతి సాధించాలంటే శాంతియుత వాతావరణం అత్యవసరం. భిన్నత్వంలో ఏకత్వం, బహుళత్వంతో కూడిన సమాజమే భారతదేశం బలం. దీన్ని విచ్ఛిన్నం చేసే ఎత్తుగడలు, ఒక మతంపై విద్వేషాన్ని వ్యాపింపజేసే వాతావరణం గత పదేళ్లలో బాగా పెరిగింది. విద్వేషం పెంచే ధోరణులను అడ్డుకోవాలి. రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోకుండా ఐక్యతే బలమని చాటిచెప్పాలి. అది ఏ మతానికి చెందినదైనా ఉగ్రవాదం ప్రమాదకరము, వినాశకరమైనది. ఉగ్రవాదంపై పోరాడటం అత్యవసరం. ఉగ్రవాదుల హత్యాకాండకూ, వారి విద్వేషపూరిత భావజాలానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం ప్రజల సమైక్యత పైన, లౌకిక విలువలపైన ఆధారపడి సాగాలి. ఉగ్రవాదం పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలి. విద్వేష విషానికి ఐక్యతే విరుగుడుగా భుజం భుజం కలిపి ముందుకుసాగితే ఉగ్ర భూతాన్ని అణగదొక్కగలం.

## ముగియనున్న కార్తీకం..
## దుర్గమ్మ భక్తులకు గుడ్ న్యూస్



**విజయవాడ, పతాకం న్యూస్:** కార్తీక మాసం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువైన శ్రీదుర్గమ్మ వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. నవంబర్ 14 నుంచి 16వ తేదీ వరకు అంటే మూడు రోజుల పాటు అమ్మ వారి దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు కార్తీక మాసం వన సమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దాంతో ప్రత్యేక దర్శనం కోసం ఏర్పాటు చేసిన రూ. 500 టిక్కెట్ల విక్రయాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగా ఈ మూడు రోజులు.. అంటే 14, 15, 16 తేదీల్లో ప్రతిరోజూ ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు రూ. 500 టికెట్ల విక్రయాన్ని నిలిపి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ మూడు రోజులపాటు అంతరాలయ దర్శనానికి ఎటువంటి వీఐపీ సిఫార్సు లేఖలు అనుమతించమని స్పష్టం చేశారు. ఈ రోజుల్లో ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల మధ్య భక్తులందరికీ "బంగారు వాకిలి" ద్వారా అమ్మవారి దర్శనం కల్పిస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

## గుంటూరులో ఉద్రిక్తత...
## పోలీసులతో అంబటి రాంబాబు వాగ్వాదం



**గుంటూరు, పతాకం న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా గుంటూరులో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలో తలపెట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఆయనకు, స్థానిక సీఐకి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసుల తీరును నిరసిస్తూ వైసీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. వైసీపీ ఇచ్చిన పిలుపు మేరకు, బుధవారం నాడు అంబటి రాంబాబు గుంటూరులోని తన నివాసం నుంచి ర్యాలీ ప్రారంభించారు. స్వామి థియేటర్ వద్దకు చేరుకోగానే, పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ర్యాలీని నిలువరించారు. ఈ క్రమంలో అంబటి రాంబాబుకు, పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లుకు మధ్య మాటామాటా పెరిగింది. సీఐ తనతో దురుసుగా ప్రవర్తిస్తూ, వేలు చూపిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని అంబటి ఆరోపించారు. గతంలో కూడా ఇదే అధికారి తన పట్ల ఇలాగే ప్రవర్తించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటన అనంతరం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "మేం 17 మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రారంభిస్తే.. ఈ ప్రభుత్వం వాటిని పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి పేదలకు విద్యను దూరం చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి ఉద్యమిస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారు. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం బడాబాబులకు కాలేజీలను కట్టబెట్టి లోకేశ్ జేబులు నింపుతున్నారు" అని అంబటి ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. "లోకేశ్ మెప్పు పొందేందుకే కొందరు పోలీసులు ఇలా ఓవరాక్షన్ చేస్తున్నారు. వారు పోలీస్ భాష మాట్లాడితే, మాకు ఆ భాష రాదా? పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు... లోకేశ్ బంధువు. అందుకే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ర్యాలీని అడ్డుకున్నారు. మమ్మల్ని అణిచివేయాలని, లోపల వేయాలని చూస్తున్నారు. మేం దేనికైనా సిద్ధం" అని హెచ్చరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు తమ ఉద్యమం ఆగదని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈ ఘటనతో గుంటూరులో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

### మాజీ సర్పంచ్ భర్త టీడీపీ నేత బండారు నరసింహనాయుడు
## అరెస్టు.. 14 రోజుల రిమాండ్
(మొదటిపేజీ తరువాయి)

మెడికల్ ఆఫీసర్ రిపోర్టులో తేలింది. దాని ఆధారంగా కేసు దర్యాప్తు పూర్తి చేసిన కోటపాడు ఎస్ఐ ధనుంజయ్‌రావు నిందితుడికి బండారు నరసింహనాయుడుని బుధవారం అరెస్ట్ చేసి చోడవరం కోర్టుకి తరలించారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడు బండారు నరసింహనాయుడుకి 14 రోజులు రిమాండ్ విధించారు. నిందితుడిని చోడవరం సబ్ జైలుకు అప్పగించారు. అయితే ఈ నిందితుడిపై అనేక భూ ఆరోపణలు పేద ప్రజల భూమిని రికార్డులు తారుమారు చేసి నిందితుడు పేరు మీద పెట్టుకొని తప్పుడు రికార్డులు సృష్టించి తప్పుడు పేపర్లతో నాలుగైదు బ్యాంకులు 5 కోట్ల వరకు రుణాలు తీసుకున్నట్టు అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికే 200 మంది రైతులు జిల్లా కలెక్టర్ చుట్టూ తిరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. అనేకమైన ఆరోపణలు భూకబ్జాలు చేయటము, కింతాడ గ్రామంలోని ప్రజలను భయభ్రాంతులను చేయటం అన్ని విధాలుగా ప్రజలను ఇబ్బందులు పెట్టే ధ్యేయంగా పనిచేసిన నరసింహనాయుడుకి తగిన శాస్తి జరిగిందని ప్రజలు హర్షవ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి వ్యక్తులు టిడిపి పార్టీకి నష్టం కలిగిస్తున్నారని పార్టీని అడ్డం పెట్టుకొని అనేక భూములు కబ్జాలు చేసి ప్రజలను రైతలను, భయభ్రాంతులను చేస్తున్న నరసింహనాయుడుని టిడిపి నుంచి సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ఎర్రకోట పేలుడు బాధితులను
## పరామర్శించిన మోడీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** భూటాన్ పర్యటన ముగించుకుని బుధవారం దేశానికి తిరిగి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీలోని లోక్‌నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి వెళ్లారు. ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడులో గాయపడి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. రెండు రోజుల భూటాన్ పర్యటన అనంతరం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న ప్రధాని, ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను, బాధితులకు అందుతున్న వైద్యాన్ని గురించి వైద్యులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు భూటాన్ పర్యటనలో ఉండగానే ప్రధాని మోదీ ఢిల్లీ పేలుడు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఢిల్లీలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను నేను అర్థం చేసుకోగలను. ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. ఈ దుఃఖ సమయంలో దేశం మొత్తం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. మన ఏజెన్సీలు ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తాయి. బాధ్యులైన వారందరినీ చట్టం ముందు నిలబెడతాం" అని భూటాన్ రాజధాని థింపులో ప్రధాని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడు ఘటన దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ముమ్మరం చేసింది. కేసు విచారణ కోసం 10 మంది అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్ఐఏ ఏడీజీ విజయ్ సఖారే నేతృత్వంలోని ఈ బృందంలో ఒక ఐజీ, ఇద్దరు డీఐజీలు, ముగ్గురు ఎస్పీలు, మిగిలిన వారు డీఎస్పీ స్థాయి అధికారులు ఉన్నారని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి.

## పెట్టుబడులు ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యం: లోకేశ్



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముందుకెళుతున్న కూటమి ప్రభుత్వం, మరో కీలక ప్రకటనకు సిద్ధమైంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఐదేళ్ల క్రితం రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ఓ ప్రముఖ కంపెనీ తిరిగి రాబోతోందని ఆయన ప్రకటించారు. "2019లో కొత్త ప్రాజెక్టులను నిలిపివేసిన ఒక కంపెనీ, రేపు తుపానులా ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వస్తోంది. పూర్తి వివరాల కోసం ఉదయం 9 గంటలకు వేచి ఉండండి!!" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. 'బిగ్ అన్ వీల్' అంటూ చేసిన ఈ పోస్టుకు InvestIn AP, ChooseSpeedChooseAP అనే హ్యాష్‌ట్యాగ్‌లను జతచేశారు. రాష్ట్రంలో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తూ, పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ హ్యాష్‌ట్యాగ్‌లు ప్రతిబింబిస్తున్నాయి. కాగా, 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత పలు కంపెనీలు తమ కార్యకలాపాలను నిలిపివేయడం లేదా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లడం జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆగిపోయిన ప్రాజెక్టులను పునఃప్రారంభించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.

## ఇల్లు అప్పగిస్తాం: చంద్రబాబు
(మొదటిపేజీ తరువాయి)

సెంటున్నర స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అవి కూడా ఊరికి దూరంగా కొండలు, గుట్టల్లో ఇచ్చి చదును పేరుతో కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఉచితంగా ఇవ్వాల్సిన ఇసుకను కూడా పందికొక్కుల్లా తిన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి. నిన్న కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించాం. ప్రతి నియోజకవర్గంలోనూ వీటిని ఏర్పాటు చేసి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు రూ.50 వేల కోట్లు రుణాలు తీసుకుని బాధ్యతగా చెల్లిస్తున్నారు. దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారు. వారికి అన్ని విధాలా శిక్షణ ఇప్పించి వ్యాపారవేత్తలుగా మారుస్తాం" అని భరోసా ఇచ్చారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో రూ.2.5 లక్షలు, గ్రామాల్లో రూ.2 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. ఇకపై బీసీలు, ఎస్సీలతో సమానంగా ముస్లిం మైనారిటీలకు కూడా గృహ నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా అందిస్తామని ప్రకటించారు. దీనివల్ల ఆర్థిక స్తోమత లేక ఇళ్ల నిర్మాణాలు నిలిపివేసిన దాదాపు 6 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల భారం పడుతుందని వివరించారు. భవిష్యత్తులో నిర్మించే ఇళ్లను ఆధునిక సౌకర్యాలతో అందిస్తామని చంద్రబాబు తెలిపారు. "ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు సబ్సిడీపై సోలార్ ప్యానెళ్లు అందిస్తాం. దీనివల్ల విద్యుత్ వినియోగదారులే ఉత్పత్తిదారులుగా మారతారు. ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం. నా తల్లి పడ్డ కష్టాలు చూసే దీపం పథకం పెట్టాను. ఇప్పుడు 'దీపం 2.0' కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామని, పులివెందులతో సహా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చే బాధ్యత తమదని స్పష్టం చేశారు. ఉగాది నాటికి మరో 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని, ఇల్లు లేని అర్హులందరినీ గుర్తించి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహిస్తామని, పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలి



కొయ్యూరు, పతాకం న్యూస్: అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం యూ.చీడిపాలెం పంచాయతీ పరిధిలో గల యూ.చీడిపాలెం ఆశ్రమ పాఠశాలను స్థానిక సర్పంచ్ దడాల రమేష్ సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనును పరిశీలించి సక్రమంగా అందిస్తున్నారా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఉపాధ్యాయుల బోధన విధానం,డిజిటల్ క్లాసుల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, వసతి గృహంలో ఆరోగ్య సంబంధిత సమస్యలు ఎదురైతే హెచ్.ఎం,వార్డెన్‌లు తీసుకునే చర్యలపై ఆరా తీశారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు హాస్పిటల్‌కు తీసుకెళ్లడం కోసం తరగతి సమయాలు వృథా అవుతున్నాయని,అందువల్ల వసతి గృహాల్లో ఏఎన్ఎం లేదా హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని కోరారు. సర్పంచ్ రమేష్ విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ఆటపాటలలో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యుడు శ్రీను,హెడ్‌మాస్టర్ కృష్ణ,వార్డెన్ టైసన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డాక్‌యార్డ్ వంతెనను ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు

### తీరనున్న పారిశ్రామిక ప్రాంతవాసుల ప్రయాణ కష్టాలు



**గాజువాక, పతాకం న్యూస్:** పారిశ్రామిక ప్రాంతవాసుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. వంతెన నిర్మాణం నిమిత్తం సుమారు 15 నెలల పాటు మూసివేసిన మార్గం తెరుచుకుంది. రాత్రి 9:30 గంటలకు నావెల్ డాక్ యార్డ్ సమీపంలో ఉన్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ వంతెనను ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ఘనంగా ప్రారంభించారు. బుధవారం ఉదయం నుంచి వంతెనపై రాకపోకలకు పోర్టు అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దాదాపు 18 నెలల పాటు సాగిన వంతెన మరమ్మతుల తర్వాత ఈ రోజు తిరిగి ప్రజలకు అందుబాటులోకి రావడం ఒక అద్భుతమైన క్షణంగా నిలిచింది. వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వంతెన ద్వారా వైజాగ్ నగర ప్రజలకు ప్రయాణం మరింత సులభం అవుతుంది,అని సమయం కూడా ఆదా అవుతుంది అని అన్నారు ఎంతోకాలం నుండి ఎదురుచూసిన ప్రజల సంతోషమే నాకు నిజమైన ఆనందం" అని భావోద్వేగంగా తెలిపారు. వైజాగ్ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే గణబాబు నిబద్ధతను ప్రతిబింబించే మరో మైలురాయిగా ఈ వంతెన నిలిచింది అని నాయకులు అన్నారు. భారీ వాహనాలు మినహా, మిగిలిన అన్నిరకాల వాహనాలను అనుమతించనున్నారు.పునర్నిర్మాణం నిమిత్తం 2024 ఆగస్టు 1 నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనను మూసివేశారు. తొమ్మిది నెలల్లో వంతెన నిర్మాణం పూర్తిచేయాల్సి ఉండగా, వివిధ కారణాలతో ఆలస్యమయింది. రూ.30 కోట్ల వ్యయంతో గుజరాత్‌కు చెందిన హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్ట్స్ సంస్థ దీనిని నిర్మించింది. ఈ నెల 10, 11 తేదీలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిపుణులు వంతెనపై లోడింగ్ పరీక్షలు చేసి, ప్రారంభానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.ఎట్టకేలకు బుధవారం సర్దార్ వల్లభభాయ్ పటేల్ వంతెన ప్రారంభమైంది. వంతెన పొడవు 330 మీటర్లు, వెడల్పు 10.5 మీటర్లు. దిగువన సముద్రం ఉన్నందున ఉప్పుగాలులకు వంతెన నిర్మాణంలో ఉపయోగించిన ఇనుము తుప్పుపట్టకుండా విదేశాల నుంచి తీసుకువచ్చిన పెయింట్లను వేశారు. ఎలక్ట్రో మాగ్నిటెక్ బేరింగులను కూడా ఏర్పాటుచేశారు. పాదచారులు నడిచి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఫుట్‌పాత్‌ను నిర్మించారు. దీనికిందనే విద్యుత్ కేబుల్స్‌ను రన్ చేయడానికి ట్రాక్‌లను నిర్మించారు. కాగా రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా వంతెనపై 15 విద్యుత్ దీపాలను అమర్చారు.
పారిశ్రామిక ప్రాంతవాసులు నేరుగా వంతెన పైనుంచి ఎస్ఆర్ కంపెనీ మీదుగా కాన్వెంట్ వంతెనకు చేరుకుని, అక్కడి నుంచి నగరంలోకి వెళ్లవచ్చు, తిరిగి వచ్చేటప్పుడు జ్ఞానాపురం దాటిన తరువాత రామ్మూర్తిపంతులు పేట మీదుగా డాక్‌యార్డు క్వార్టర్స్ మార్గంలో వంతెనపైకి వచ్చి, అక్కడి నుంచి పారిశ్రామిక ప్రాంతానికి చేరుకోవచ్చు. వంతెన అందుబాటులోకి రానుండడంతో ప్రయాణాలకు సుమారు ఆరు కిలోమీటర్ల దూరం తగ్గనుంది.

# వీఎంఆర్‌డీఏ కమిషనర్‌గా తేజ్ భరత్

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి ఎన్.తేజ్ భరత్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆయన ప్రస్తుతం మెప్మా డైరెక్టర్‌గా విజయవాడలో పనిచేస్తున్నారు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న విశ్వనాథన్‌ను గత నెల తొమ్మిదో తేదీన ఐ అండ్ పీఆర్ డైరెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసిన సంగతి తెలిసిందే. విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఆయన సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ



కార్యాలయానికి తరచూ వెళుతున్నా పెట్టుబడుల సదస్సు కారణంగా వీఎంఆర్‌డీఏపై పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నారు. ముఖ్యంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమయ్యేలోగా ఏడు మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించే బాధ్యతను ప్రభుత్వం వీఎంఆర్‌డీఏకు అప్పగించింది. విశ్వనాథన్ వెళ్లిన తరువాత ఆ పనుల్లో పెద్దగా పురోగతి లేకుండా పోయింది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లడంతో పూర్తిస్థాయి అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. నగరంలో ఈ నెల 14, 15 తేదీల్లో పెట్టుబడుల సదస్సు జరగనున్న ఉన్న నేపథ్యంలో తేజ్ భరత్ వెంటనే విధుల్లో చేరే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం వచ్చేసరికి ఆయన ఇక్కడ బాధ్యతలు తీసుకుంటారని సమాచారం.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మళ్ల

### కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని ప్రజలకు మళ్ల విజయప్రసాద్ పిలుపు





**గోపాలపట్నం, పతాకం న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, డాక్టర్ మళ్ల విజయప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న 40వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోటి సంతకాలు సేకరణ చేసి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అని ప్రజలను మాజీ ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి సొంత ఇంటి కలే నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: పల్లా శ్రీనివాసరావు



**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక జోనల్ కార్యాలయంలో ప్రధాన మంత్రి అవాజ్ యోజన పథకంలో గాజువాక నియోజకవర్గం లో ఎంపికైన లబ్ధిదారులకు 2.5 లక్షలు విలువ చేసే వర్క్ ప్రొసీండింగ్స్ ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో లబ్ధిదారులతో పల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 50 వేల మంది లబ్ధిదారులు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకానికి ఎంపిక అయ్యారని అన్నారు. అలాగే విశాఖ జిల్లా మొత్తంలో 2800 మందిగా, గాజువాక నియోజకవర్గానికి 1343 మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గాజువాక నియోజవర్గానికి చెందిన లబ్ధిదారులకు సుమారు 335 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ ఈఈ. డి సుబ్రహ్మణ్యం, ఏ ఈ గోపాల కృష్ణ, జోనల్ కమీషనర్ శేషాద్రి, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి, నియోజకవర్గ టీడీపి ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్, బీజేపీ ఇంచార్జి కరణం రెడ్డి నర్సింగరావు, కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, బోండా జగన్, పల్లా శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, రాజాన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు





**మాడుగుల, పతాకం న్యూస్:** మాడుగుల మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో నాలుగు మండలాలకి సంబంధించిన 30 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 16,25,080 రూపాయల చెక్కులను మాడుగుల నియోజవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా అందచేసారు కూటమిలో ముఖ్యమంత్రి, చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి లోకేష్ పేదవాడు ఆరోగ్యం కోస%శీ% హాస్పిటల్ కి వెళ్లి అప్పులుపాలు అయి ఇంటికి వచ్చి చితిరివైపోతున్నారు, ఆరోగ్యం బాగుందన్న సంతోషమా? అప్పుల్లో చిదిరిపోతున్నారా అన్న పరిస్థితులు ఇవాళ చాలా పేద కుటుంబాలు ఉన్నాయి. అందుకే చంద్రబాబు నాయుడు ఆరోగ్యశ్రీ కార్డు 25 లక్షలు ఉన్నా, లైఫ్ ఇన్సూరెన్స్, ఆరోగ్య ఇన్సూరెన్స్ 2,50,000 రెండు లక్షల యాభై వేలు పెట్టినా, ఇంకా ఎంతో మంది పేదవాళ్ళు హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేసుకోలేక, అప్పులపాలైపోయి ఉన్నారు ఆరోగ్యశ్రీ కార్డు వినియోగించుకోలేని ప్రజలు ఉన్నారు ఎందుకంటే ఆరోగ్యశ్రీ హాస్పిటల్లో అందుబాటులో లేవు. మన మాడుగుల లాంటి మారుమూల ప్రాంతాలకి విశాఖపట్నంలో 40, ఉన్నాయి ఆరోగ్యశ్రీ హాస్పిటల్. కానీ ఎంతమంది వెళ్లగలుగుతారు? మనం లోకల్ గా ఏ చోడవరంలోనో, అనకాపల్లిలోనో ఎక్కడో వైద్యం చేయించుకుంటున్నాం. అందుకే చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కూడా దీనికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయన చెక్కులు కూడా లేట్ అయితే ట్రాక్ చేసి మమ్మల్ని అడుగుతున్నారు ఎమ్మెల్యేలని. "ఎందుకు ఈ చెక్కులు మీ ఇళ్లల్లో ఇంతకాలం ఉన్నాయి?" అని అడుగుతున్నారు. అందుకే చెక్కులు రాగానే మినిమం నాలుగు, ఐదు రోజులు లోపునే, వారం రోజులు లోపునే చెక్కులు పేదవాళ్ళకి అందిస్తున్నాం, వాళ్ళ బాధల్లోంచి విముక్తి చేయిస్తున్నాం. ఇలాంటి బహుత్తర కార్యక్రమం ఇచ్చిన చంద్రబాబు నాయుడు నేను మరొక్కసారి ఇలాంటి పేదవాళ్లని ఆదుకునే మంచి కార్యక్రమం, ఆరోగ్య కార్యక్రమాన్ని ఇస్తున్నందుకు వారిని ప్రత్యేక అభినందిస్తూ, మరి ఇంకా మిగతా లబ్దిదారులకి కూడా ఇస్తామన్నారు , ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎన్డీఏ కూటమి నాయకులు మరియు లబ్ధిదారులు తదితరులుపాల్గన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణపై వైసీపీ ఆధ్వర్యంలో మాడుగులలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ




**మాడుగుల, పతాకం న్యూస్:** బుధవారం ఉదయం 10 గంటలకు మాడుగుల నియోజకవర్గం, మాడుగుల మండల ప్రధాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో ఉన్న 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అన్యాయంగా ప్రైవేట్ పరం చేస్తూ పేదప్రజలకు నష్టం చేస్తుండడంతో ప్రజలుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలుకు, విద్యార్థులకు అండగా నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాల నాయుడు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి ఈర్లే అనురాధ విచ్చేసి స్థానిక దేవి ఆలయం నుండి నిరసనలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీగా స్థానిక తహసీల్దార్ గారి కార్యాలయం వద్దకు చేరుకొని తహసీల్దార్ వినతిపత్రం అందజేస్తూ ఈ ప్రభుత్వం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణం చేస్తున్నది,ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అని ప్రజలతో మేము, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దత్తుగా వచ్చి ప్రజలుకు మేలు జరగాలి అని ప్రభుత్వ విధానాలను వ్యతిరేకం చేస్తున్నాము అని వివరిస్తూ మీ ద్వారా ప్రభుత్వంనకు వినతిపత్రం అందజేయడం జరిగిందిఅని మాజీ మంత్రి బూడి మీడియా సమావేశంలో అన్నారు. కార్యక్రమానికి నాలుగు మండలాల ఎంపీపీలు,జడ్పీటీసీలు,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల రాష్ట్ర,జిల్లా,మండల వివిధ హొదాలు కలిగిన పార్టీ నాయకులు,సర్పంచ్లు,ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,విద్యార్థులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# 45 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా!

## చోద్యం చూస్తున్న అధికారులు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు.. అక్రమార్కులు కన్నేస్తున్నారు. కొండ, చెరువు, గుట్ట, కాలువ.. కాదేది ఆక్రమణకు అనర్హం అన్న చందంగా కబ్జాకు పాల్పడుతున్నారు. జిరాయితీ భూముల్లా సాగు చేస్తున్నారు. మందస మండలం లోహరిబంద పంచాయతీలో యశోదనగర్ వద్ద గొండూరు గుట్ట పేరుతో 50 ఎకరాల కంకర మెట్టను ఇదే తరహాలో చెరబడుతున్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే సుమారు 45 ఎకరాలు ఆక్రమణకు గురైంది. ఆక్రమిత స్థలంలో పశువుల పాకలు, షెడ్డులు, పేరిట చిన్నచిన్న గుడిసెలు నిర్మిస్తున్నారు. ఇక్కడ ఆరేళ్లుగా ఆక్రమణ పర్వం కొనసాగుతున్నా.. అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తుండటం గమనార్హం. మందస మండలం లోహరిబంద పంచాయితీ పరిధిలో గొండూరు గుట్ట పేరుతో సర్వే నెంబరు110లో 50 ఎకరాల కంకర మెట్ట విస్తరించి ఉంది. బీడు ప్రాంతంలో ముళ్లపొదలుతో నిండిన ఈ ప్రాంతాన్ని అప్పటి రెవెన్యూ అధికారులు గుర్తించగా.. 1993లో టీడీపీ ప్రభుత్వం అప్పటి ఎమ్మెల్యే గౌతు శివాజీ తల్లి యశోదమ్మ పేరుతో ఇక్కడ 80 మంది పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. రహదారులు, విద్యుత్ సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించింది. ఏడేళ్ల కిందట ఇక్కడ రహదారిని తారురోడ్డుగా మార్చడంతో అక్రమార్కులు కన్ను ఈ ప్రాంతంపై పడింది. ఒక్కొక్కరూ ఎకరా, రెండు ఎకరాల చొప్పున కబ్జాకు పాల్పడ్డారు. ఆక్రమిత స్థలంలో రేకుషెడ్డులు, గొర్రెలు పాకలు, పశువుల శాలలు నిర్మించారు. మరికొందరు జీడి, అరటి, మునగ మొక్కలు నాటి సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతానికి ఆనుకుని తోటలు ఉన్న స్థానికులే ఆక్రమణకు పాల్పడటం గమనార్హం. దీనిపై గ్రామస్థాయి నాయకులు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. దీంతో 50 ఏకరాల్లో సుమారు 45ఎకరాలు పరాధీనమయ్యాయి. ఈ ప్రాంతంలో విద్యుత్‌తోపాటు మౌలిక సుదుపాయాలు కల్పించడంతో ఇక్కడ ఎకరా విలువ ప్రస్తుతం రూ.50లక్షల పైమాటే. ఆ లెక్కన ఆక్రమణకు గురైన సుమారు 45ఎకరాల విలువ సుమారు రూ.23 కోట్ల వరకు ఉంటుందని అంచనా.. లోహరిబంద నుంచి యశోదనగర్ మీదుగా.. ఎల్ కొత్తూరు వరకు తారురోడ్డు నిర్మించారు. దీంతో ఈ ప్రాంతానికి భారీ డిమాండ్ నెలకొంది. ఇదే ప్రాంతంలో లోహరిబంద హైస్కూల్ ఆట స్థలానికి సుమారు రెండెకరాల స్థలం కేటాయించారు. ఆ స్థలంలోనే జగనన్న కాలనీకి పట్టాలు మంజూరు చేయగా... ఆట స్థలం కావడంతో కొన్ని ఇళ్లు పునాదులతో ఉండగా.. మరికొన్ని నిలిచిపోయాయి. ఈ ఆక్రమణలపై అధికారులు స్పందించి భూములు పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు. ఈ గుట్టకు మరోవైపు దిగువ భాగంలో రెండు చిన్న చెరువులు ఉన్నాయి. వేసవిలో పశువులు, మూగజీవాలు దాహార్తి తీర్చుకోవడానికి వందేళ్లకు ముందే గ్రామస్థులు తవ్వించారు. దీంతో ఆక్రమార్కులు వాటిని కూడా విడిచి పెట్టకుండా కంచెలు కట్టి ఆక్రమించారు. జీడి, ఆరటి, మామిడి పంటలు సాగుచేస్తున్నారు. ఇళ్లకు ఆనుకొని సుమారు రెండెకరాల ఆటస్థలం కూడా జగనన్న కాలనీల నిర్మాణాలతో నిరుపయోగంగా మారింది.

# ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఇంటర్ విద్యార్థుల ఆందోళన




- **అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ స్కూలు బయట బైఠాయింపు**
- **విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్**
- **డిఈఓ హామీతో నిరసన ధర్నా విరమించిన విద్యార్థులు**
- **విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న తాసిల్దార్ గోపికృష్ణ**

**చీరాల, పతాకం న్యూస్:** ఫీజుల పేరుతో ఇంటర్ విద్యార్థుల వద్ద ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రశ్నించిన విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విద్యార్థులు భగ్గుమన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఇంటర్ విద్యార్థులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. కాగా అడ్మిషన్ ఫీజు రూ. 250 ఉంటే సుమారు రూ.2500 వరకు ప్రతి విద్యార్థి వద్ద అక్రమంగా నగదును అధికంగా వేలకు వేలు వసూలు చేస్తూన్నారని విద్యార్థులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీరాల ఏపీ మోడల్ స్కూల్ ల్లో విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్ తరహాలో ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఇరువురు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఎగ్జామ్ ఫీజు రూ. 500 ఉండగా రూ.1000 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ల్యాబ్ మెయింటెన్స్, వివిధ కారణాలతో విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థుల ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధిక ఫీజులు ఎందుకు వసూలు చేస్తున్నారు అని ప్రశ్నించిన విద్యార్థులపై కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ ప్రాక్టికల్స్ లో మార్కులు తగ్గిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు విద్యార్థులు తమ దృష్టికి తెచ్చారన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు ఏపీ మోడల్ స్కూల్ లో జరుగుతున్న అన్యాయాలపై పూర్తి విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న డీఈవో పురుషోత్తం, తాసిల్దార్ గోపికృష్ణ, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావులు స్కూల్ ప్రాంగణాకిని చేరుకొని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులు, పోలీసులు విద్యార్థులకు న్యాయం చేస్తామని ధర్నా విరమించాలని కోరడంతో తాత్కాలికంగా నిరసన ధర్నాను విద్యార్థులు విరమించారు.

# ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు అందని బియ్యం, ఇతర సరుకులు.. ఆకలితో విద్యార్థులు



**అనంతగిరి, పతాకం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అశ్రమమోన్నాతాల లో రోజు వారి. ప్రైమరీ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా మెనుతో కూడిన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో జిసిసిల ద్వారా సరఫరా చేస్తున్న మెను ఆహార పదార్థాలు నెలల తరబడి సప్లయ్ కాక మండల కేంద్రం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఈ నవంబర్ నెల్ల కు సంబంధించి లాగిన్ లో ఫింగర్ అప్డేట్ కాక బియ్యం ఇతర సరుకులు హాస్టల్ వసతి కు అంధక సుమారు 400 మంది పైగా విద్యార్థులకు మెనుతో కూడిన ఆహారం ఏ విదాంగ అందించాలని అర్థం కాని పరిస్థితి తో అక్కడ డిప్యూటీ మ్యాట్రిన్ వేరే పాఠశాల నుండి బియ్యం ఇతర సరుకులు అప్పు తీసుకోవాచ్చి పెట్టావరసిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. ఇది ఇలా ఉన్నప్పటికీ మారుమూల పైనంపాడు పంచాయతీ దిగువసానభ ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో అక్టోబర్ .నవంబర్. నెలలకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం బియ్యం తో పాటు ఇతర సరుకులు జిసిసి ద్వారా సప్లయ్ కాకపోవడంతో పాఠశాలలో విద్యను అభ్యసించే 65 మంది విద్యార్థులు ఆకలితో చదువుకుంటున్న పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా సరే సంబంధిత సివిల్ సప్లయ్ ఉన్నత . మండల విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ పాఠశాలలకు నెలవారీగా సరపర చేసే బియ్యం ఇత్తర నిత్యావసర సరుకులు సరఫర చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. లేనిపక్షల విద్యార్థులతో కలిసి మండల కేంద్రం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

# పర్యాటకానికి స్వర్గధామం మన్యం



**సాలూరు, పతాకం న్యూస్:** 'గత వైసీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాలు అంటే కేవలం డోలీ మోతలనే అనేలా చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అడవి బిడ్డల అభివృద్ధికి బాటలు వేస్తూ ఇక్కడి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తుంది. పర్యాటకానికి స్వర్గధామంగా మన్యం జిల్లా మారింది.' అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. కురుకూటి పంచాయతీ దళాయివలస గ్రామ సమీపంలో అడపరాయి జలపాతాన్ని (వాటర్‌ఫాల్స్) ఆమె ప్రారంభించారు. జలపాతం వద్ద గిరిజనులు, అధికారులు ఏర్పాటు చేసిన షాపులతో పాటు ప్రకృతి అందాలను, జలపాతాల సోయగాలను ఆమె తిలకించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఊటీ, కొడైకెనాల్, అరకు, లంబసింగి అందాలకు మించేలా జిల్లాలో అనేకచోట్ల వాటర్ ఫాల్స్ ఉన్నాయన్నారు. 11 నుంచి 14 జలపాతాలను ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేశామని అన్నారు. ఇప్పటికే మొగనాళి, అడపరాయి వద్ద జలపాతాలు ప్రారంభించామని, త్వరలో తోణాం సమీపంలోని ఉన్న శిఖపరువు, భామిని, కురుపాంలోని వాటర్ ఫాల్స్‌ను కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయం మేరకు వీటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా చేయడమే లక్ష్యమని అన్నారు. పర్యాటకులు రాత్రివేళల్లో బస చేసేందుకు, వారికి సౌకర్యాలను కల్పించేందుకు ఈ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అందుకుగానూ గిరిజనులకు రూ.3నుంచి రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. జిల్లాలో 98 రోడ్ల నిర్మాణానికి రూ.28 కోట్ల నిధులు మ ంజూరు చేశామని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, సీఐ రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఆముదాల పరమేశు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్న ఆదివాసీ గిరిజన సంఘం



**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** జల్... జంగిల్... జమీన్... నీరు... అడవి... భూమి కాపాడటమే బిర్సా ముండా కు ఇచ్చే నిజమైన నివాళి అని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ అన్నారు. డుంబ్రిగూడ మండలం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిత్రపటానికి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన సూర్యనారాయణ, 19వ శతాబ్దంలో జార?ండ్ రాష్ట్రంలో బ్రిటిష్, స్వదేశీ భూస్వాముల చేతుల్లో అణచివేతకు గురైన అడవి ప్రజల కోసం పోరాడిన వీరుడు బిర్సా ముండా అని కొనియాడారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, చట్టాలు కాపాడిన ఆయన... జల్... జంగిల్... జమీన్... నీరు... భూమి... అడవి ఆదివాసుల హక్కులుగా పేర్కొని, తమ ప్రాంతంలో స్వయం పాలన కావాలని గొప్ప త్యాగం చేశారని తెలిపారు.

# వడ్డాది పెద్దేరు నదిలో వ్యక్తి గల్లంతు...ముమ్మరంగా గాలిస్తున్న పోలీసులు

**బుచ్చయ్యపేట, పతాకం న్యూస్:** వడ్డాది పెద్దేరు నదిలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. గ్రామానికి చెందిన మొగ్గ నాగప్పారావు అనే యువకుడు మంగళవారం ఉదయం నదిలో చేపల వేట కోసం వెళ్లి



ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఎస్సై ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు గజ ఈతగాళ్ల పెద్దేరు, తాచేరు నదులలో అప్పారావు కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. తమ కుమార్డు నాగప్పారావు ఆచూకీ కనిపించకపోవడం తో కుటుంబ సభ్యులు ఆందోళన లో పడి విచారంలో మునిగారు.

# ఏనుగుల తరలింపులో జాప్యం

## పంటలు సర్వ నాశనం



**విజయనగరం, పతాకం న్యూస్:** జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి. జనావాసాల మధ్య సంచరిస్తూ స్థానికులను హడలెత్తిస్తున్నాయి. వరి, టమాటా, మొక్కజొన్న తదితర పంటలతో పాటు మోటారు ఇంజన్లు, డ్రిప్ ఇరిగేషన్ పైపులను ధ్వంసం చేస్తున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒంటరిగా బయటకు వెళ్లలేకపోతున్నారు. పొలాలకు వెళ్లేందుకు కూడా సాహసించడం లేదు. ఇప్పటికే గజరాజుల దాడిలో పదుల సంఖ్యలో ప్రజలు మృతి చెందారు. వేలాది ఎకరాల్లో పంటలు నాశనమయ్యాయి. మరోపక్క ఏనుగులు కూడా ప్రమాదాలకు గురై మృత్యువాతపడుతున్నాయి. ప్రస్తుతం పాలకొండ డివిజన్‌లో ఒక గుంపు, పార్వతీపురం డివిజన్‌లో మరో గుంపు మొత్తం 14 ఏనుగులు జిల్లాలో సంచరిస్తున్నాయి. వీటి తరలింపునకు ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమయ్యాయి. కనీసం పునరావాస కేంద్రం పనులైనా పూర్తిచేసి ఆ ప్రదేశానికి తరలించాలని జిల్లా ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీ



**గాజువాక, పతాకం న్యూస్:** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా బుధవారం గాజువాక లో జరిగిన "ప్రజా ఉద్యమం ర్యాలీ" విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాజువాక వైసీపీ పార్టీ పరిశీలకులు తైనాల విజయ్ కుమార్, గాజువాక వైసీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి లను వైఎస్ఆర్సిపి విశాఖ జిల్లా వాణిజ్య విభాగం జిల్లా సెక్రటరీ దుగ్గపు దానప్పలు 87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కలిసారు.

# డౌనూరు పంచాయతీ బచ్చింత గ్రామంలో గృహప్రవేశ వేడుకలు



**కొయ్యూరు, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ బచ్చింత హాబిటేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), ఎంపీటీసీ సభ్యులు, జిసిసి చైర్మన్, కూటమి పార్టీ నాయకులు,మండల అభివృద్ధి అధికారి,హౌసింగ్ విభాగం ఏఈ, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వర్క్ ఇన్‌స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హౌసింగ్ లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లలోకి ప్రవేశించి ఆనందం వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులు మరియు అధికారులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ హౌసింగ్ పథకం ద్వారా గృహాలు అందించడం చారిత్రాత్మకమని,ఈ కార్యక్రమం గిరిజన కుటుంబాలకు కొత్త ఆశను నింపిందని తెలిపారు.

# అన్నమయ్య రిజర్వాయర్ పునరుద్ధరణకు మోక్షమెప్పుడో?

**కడప, పతాకం న్యూస్:** అన్నమయ్య రిజర్వాయర్ పునరుద్ధరణకు మోక్షమెప్పుడో తెలియడం లేదు. 2019 నవంబర్ 19న జవాద్ తుపాన్ ధాటికి అన్నమయ్య రిజర్వాయర్ కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. సాగునీటి పారుదలరంగ నిపుణుల కమిటీల వరుస సర్వేలు, డిజైన్ల రూపకల్పన, 25 శాతంలోపు పనుల నిలిపివేత జాబితాలో రిజర్వాయర్ చేర్పు, కొలిక్కిరాని కాంట్రాక్టు రద్దు ఘటనలతో అంతులేని కాలయాపనకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. 2023లో ఏడుగురు ఐఐటి నిపుణులు, ముగ్గురు ప్రొఫెసర్లు, ఢిల్లీ సిడబ్ల్యుసి హైడ్రాలజీ నిపుణులు రిజర్వాయర్‌ను పరిశీలించారు. 500 ఏళ్ల ప్రవాహాన్ని పరిగణలోకి తీసుకుని 12 మీటర్ల ఎత్తు, ఎనిమిది లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి డిజైన్‌కు ఆమోదించారు. తాజాగా ఈ ఏడాది జులైలో టెక్నికల్ నిపుణుల కమిటీ, ఆగస్టులో తిరుపతి ఐఐటి, సెప్టెంబర్‌లో మద్రాస్ ఐఐటికి చెందిన నిపుణులు ఐఎండి డేటా, ఎల్‌నినోల ఆధారంగా వరద తీవ్రత అంచనా, డయాఫ్రమ్ వాల్, స్పిల్‌వే, గేట్ల ఏర్పాట్లపై అధ్యయనం చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఏజెన్సీని రద్దు చేయకుండా ఇన్వెస్టిగేషన్ చేపట్టాలనే మౌఖిక ఆదేశాల నేపథ్యంలో ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. 2021 నవంబర్ నుంచి 2025 సెప్టెంబర్ వరకు ప్రభుత్వ, ప్రయివేటు సర్వే సంస్థలు పునరుద్ధరణ డిజైన్లకు రూపకల్పన చేశాయి. 2023 డిసెంబర్‌లో 2.5 టిఎంసిల సామర్థ్యం, 10 గేట్లు, ఐదు లక్షల క్యూసెక్కుల డిశ్చార్జితో కూడిన డిజైన్ నిర్మాణానికి మొగ్గు చూపాయి. అప్పటి ప్రభుత్వ ఆమోదం సైతం లభించింది. రూ.787.77 కోట్లతో 2076 జిఒ విడుదల చేసింది. 2024లో సార్వత్రిక ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో 25 శాతంలోపు పనుల నిలిపివేతలో భాగంగా



అన్నమయ్య సర్వే, ఇన్వెస్టిగేషన్ పనుల్ని నిలిపివేశారు. ఫలితంగా డిజైన్ వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. తెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజీ తరహా ప్రమాదం పొంచి ఉందనే భయంతో కాంక్రీట్ డ్యామ్ నిర్మాణ డిజైన్ కాదని, మరో డిజైన్‌కు జలవనరుల శాఖ మొగ్గు చూపింది. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఢిల్లీ, మహారాష్ట్రలోని సిఇసిడిసి, సిడబ్ల్యుడిపిఆర్ఎస్ నిపుణుల సహకారాన్ని తీసుకుంది. 2.5 టిఎంసిల నిల్వ సామర్థ్యం, 12 మీటర్ల ఎత్తు, 25 మీటర్ల ఎత్తులో హెడ్‌వర్క్స్, 14 నుంచి 19 గేట్లు, 8.23 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి పరిమాణంతో డిజైన్‌కు కేంద్రంలోని సిడబ్ల్యుడిసి ఆమోదించింది. హైడ్రాలజీ విభాగంలోని పది మంది ఇంజనీరింగ్ నిపుణుల్లో ఐదుగురు సంతకాలు చేసినట్లు సమాచారం. 12 మీటర్ల ఎత్తు, ఎనిమిది లక్షల క్యూసెక్కుల డిశ్చార్జితో రిజర్వాయర్‌ను నిర్మిస్తే బహుదా బేసిన్ పరిధిలోని 24 వేల ఎకరాల ఆయకట్టు ప్రాంతం సహా రాజంపేట, నందలూరు ప్రాంతాలకు ముంపు ప్రమాదం ఉందనే వాదన వినిపిస్తోంది. బహుదా నదికి ఇరువైపులా 20 కిలోమీటర్లు ప్రొటెక్షన్‌వాల్స్ నిర్మించాల్సి పరిస్థితి ఏర్పడనుంది. నిపుణుల సిఫారసుల మేరకే అన్నమయ్య రిజర్వాయర్ పునరుద్ధరిస్తామని 2025 సెప్టెంబర్‌లో సిఎం చంద్రబాబు పేదలసేవలో పేరిట రాజంపేటలో నిర్వహించిన సభలో హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎటువంటి పురోగతీ కనిపించడం లేదు.

# మదనపల్లెలో కిడ్నీ రాకెట్



**అన్నమయ్య జిల్లా, పతాకం న్యూస్:** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కిడ్నీ రాకెట్ వ్యాపారం బట్టబయలైంది. మహిళ మృతి చెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను, ఆస్పత్రి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు డబ్బు కోసం తన కిడ్నీ ఇచ్చేందుకు విశాఖపట్నానికి చెందిన మహిళ మదనపల్లి ఎస్‌బిఐ కాలనీ ఉన్న గ్లోబల్ ఆసుపత్రికి వచ్చారు. ఆపరేషన్ వికటించి ఆమె మరణించారు. మృతురాలి భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్‌గా ఉన్న డాక్టర్ ఆంజనేయులు కుమారుడు, కోడలు ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణం ఎస్‌బిఐ కాలనీలో గ్లోబల్ హాస్పిటల్ నిర్వహిస్తున్నారు. ఆంజనేయులు కోడలు ప్రభుత్వ డయాలసిస్ సెంటర్‌లో వైద్య సేవలందిస్తున్నారు. బాగా డబ్బున్న డయాలసిస్ పేషెంట్లకు నిరుపేదలైన మహిళలను, పురుషులను ఎరగా చూపించి కిడ్నీ రాకెట్ నడిపేవారు. వీరికి సహాయంగా పుంగనూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో డయాలసిస్ సెంటర్‌లో పనిచేస్తున్న బాలాజీ నాయక్, మదనపల్లి హాస్పిటల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో పనిచేస్తున్న బాల రంగడు మీడియేటర్లు పద్మ, సత్య, వెంకటేశులు ఉన్నారు. వీరందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై 26న నిరసన




**గుంటూరు, పతాకం న్యూస్:** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న దేశ వ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమంలో రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వివిధ రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బ్రాడీపేటలోని పిఎల్ రావు భవన్‌లో రైతు, కార్మిక సంఘాల జిల్లా ఐక్య కార్యాచరణ సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గతంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా నూతన వ్యవసాయ చట్టాలను తీసుకురావటంపై ఏడాదిపాటు ఢిల్లీలో చారిత్రాత్మక పోరాటం చేసి, చట్టాలను తిప్పికొట్టిన సంగతిని గుర్తు చేశారు. అయితే నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డిదారిలో కొత్త చట్టాలతో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయటానికి యత్నిస్తోందని అన్నారు. కార్మిక చట్టాలు రద్దు చేసి, లేబర్ కోడ్‌లు తెచ్చారని, పనిదినాలను 8 గంటల నుండి 13 గంటలకు పెంచారని, మహిళలతో కూడా రాత్రిపూట పని వేళలు ఉండే విధంగా చట్టాల్లో మార్పులు చేశారని విమర్శించారు. చట్టాల్లో మార్పుల ద్వారా కార్మికుల సంక్షేమాన్ని పెట్టుబడిదా రులకు తాకట్టు పెడుతున్నారన్నారు. పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమను, వ్యవసా యాన్ని దెబ్బతీసే విధంగా విదేశాల నుండి వ్యవసాయ, అనుబంధ ఉత్పత్తులను దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ఈ విధానాలను అందరూ వ్యతిరేకించాలని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సమావేశంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.అజరుకుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, రైతుకూలి సంఘం నాయకులు వి.నరసింహారావు, రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.రంగారెడ్డి, పి.శివాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, ఎఐఎఫ్‌టియు నాయకులు కె.రంగారావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.విటల్‌రెడ్డి, కె.జగన్నాథం, రైతుకూలీ సంఘం నాయకులు భాస్కరరావు, ఎఐవైఎఫ్ నాయకులు జె.చైతన్య పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో రూ.3 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ సీజ్.. ఇద్దరు అరెస్ట్



**హైదరాబాద్, పతాకం న్యూస్:** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టుబడటం కలకలం రేపింది. అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద సుమారు రూ.3 కోట్ల విలువైన వస్తువులను సెంట్రల్ ఇండిస్టియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉండే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, పెద్ద సంఖ్యలో డ్రోన్లు, ఎలక్ట్రానిక్ స్మార్ట్ వాచ్‌లు, ఖరీదైన ఐఫోన్లు బయటపడ్డాయి. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులను సూర్య ప్రకాశ్, మహమ్మద్ జాంగిర్‌గా గుర్తించారు. ఇంత పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను ఎలాంటి పత్రాలు లేకుండా ఎందుకు తరలిస్తున్నారనే కోణంలో విమానాశ్రయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వస్తువులను ఎక్కడికి తరలించడానికి ప్రయత్నించారు ? దీని వెనుక ఎవరైనా ఉన్నారా ? అనే వివరాలను రాబట్టే పనిలో అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# విశాఖ సమ్మిట్‌లో కార్మికుల సంక్షేమంపై చర్చించండి

**అమరావతి, పతాకం న్యూస్:** విశాఖ సిఐఐ సమ్మిట్‌లో ఉపాధి, ఉద్యోగాల కల్పన, కార్మిక సంక్షేమంపైనా ప్రత్యేకంగా చర్చ జరగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విజయవాడ బాలోత్సవభవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కె.ప్రభాకరరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెట్టుబడులు సదస్సులో పేరుతో జరిగేవన్నీ ప్రభుత్వం, కార్పొరేట్ల భాగస్వామ్యంగా ఉంటున్నాయి తప్ప ప్రజల భాగస్వామ్యానికి చోటు ఉండటం లేదని అన్నారు. గతంలోనూ అనేక సదస్సులు జరిగాయని, వాటిద్వారా ఉపాధి ఎంత వచ్చిందో బయటపెట్టాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం వచ్చే పెట్టుబడులను సిపిఎం ఆహ్వానిస్తుందని చెప్పారు. గతంలో పెట్టు బడులు వచ్చాయని పెద్దఎత్తున ప్రచారం చేసినా ఉపాధి పెరగలేదని, స్థానికులకు పనులు దొరకలేదని అన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా స్టీలు ప్లాంటులో ఆరువేల ఉద్యోగాలను తీసేశారని తెలిపారు. ఇప్పటికే విశాఖ ఐటి భవనాలు పరిశ్రమలు రాక ఖాళీగా ఉన్నాయన్నారు. గంగవరం పోర్టులో స్థానికులను తీసుకుని తరువాత తొలగించారని అన్నారు. లెక్కల్లో చూపించడానికే ఇలాంటిది చేశారని పేర్కొన్నారు. నిజంగా అభివృద్ధిని కోరుకుంటే ప్రజలను, కార్మికులను అన్నింటిలో భాగస్వాములను చేయాలని అన్నారు. అప్పుడే పెట్టుబడుల సదస్సు లకు విలువ ఉంటుందన్నారు. కేవలం కార్పొరేట్ల కోసమే సదస్సులు నిర్వహించేలా ప్రభుత్వం వ్యవహరించకూడదని, రాష్ట్రం, ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో బాంబ్ బ్లాస్ట్ ఘటనలో మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని చెప్పారు. ఈఘాతుకానికి కారకులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు.. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో ఇంటిలిజెన్స్, రాజకీయ వైఫల్యం ఉందని తెలిపారు. పుల్వామా, పెహల్గాంతోపాటు అనేకచోట్ల ఉగ్రదాడులు జరిగాయని వీటిని గుర్తించడంలోనూ ప్రజల ప్రాణాలు కాపాడటంతోనూ కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. పెహల్గాం ఉగ్రవాదులను ఇప్పటి వరకూ పట్టుకోలేదని పేర్కొన్నారు. సర్జికల్ స్ట్రైక్స్ చేశామని, ఉగ్రవాదాన్ని అంతమొందించామని బిజెపి ప్రచారం చేసుకుంటోంది




మినహా వాస్తవంగా అణచివేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడులు జరుగుతాయనే సమాచారంతో తనిఖీలు చేస్తున్న కేంద్రం ముందుగానే వాటిని ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇలాంటి సమయాల్లో మతాన్ని టార్గెట్ చేసుకుని ప్రచారం చేయడం వల్ల వైషమ్యాలు పెరుగుతున్నాయి మినహా ఉగ్రవాదం తగ్గదని చెప్పారు.. ఇప్పటికైనా కేంద్రం స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉగ్రవాద నివారణకు అవసరమైన సలహాలు సూచనలు తీసుకుని వాటిని అమలు చేయాలని కోరారు.మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తొలుత చెప్పిన ప్రభుత్వం ఎన్యూమరేషన్లో తగ్గించుకుంటూ వస్తోందని అన్నారు. వరి, అరటి, మొక్కజన్న, పసుపు వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో రైతుల సంఖ్యను తగ్గిస్తున్నారని తెలిపారు. గతంలో ఉచిత పంటల బీమా వల్ల రైతులకు ఉపయోగం కలిగిందని, ప్రస్తుతం అది లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అలాగే సిసిఐ అనుసరిస్తున్న విధానం వల్ల పత్తిరైతులకు అన్యాయం జరుగుతోందని, నిబంధనలు మార్చాలని డిమాండు చేశారు. మొక్కజన్న రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులు అందరినీ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రెగ్యులర్ హామీ అమలెప్పుడు? కాంట్రాక్టు అధ్యాపకుల ఎదురు చూపులు



**అమరావతి,, పతాకం న్యూస్:** తమను రెగ్యులర్ చేయాలని కొన్నేళ్లుగా కాంట్రాక్టు అధ్యాపకులు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగులు క్రమబద్ధీకరణకు అర్హులని గత సర్కారు గుర్తించింది. వీళ్లందరి సర్వీస్ రెగ్యులరైజ్ చేసేందుకు 2023 అక్టోబర్ 20న శాసనసభలో యాక్ట్ 30 పేరుతో గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చారు. ఈ యాక్ట్‌కు అనుగుణంగా జిఒ నంబర్ 114 ఉత్తర్వులు విడుదల చేశారు. దీని ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఫారెస్ట్ తదితర శాఖల్లో పని చేస్తున్న సుమారు 3,500 మందిని రెగ్యులర్ చేశారు. కానీ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న 3,572 మందిని, డిగ్రీ కాలేజీల్లో 600 మంది, పాలిటెక్నిక్ కళాశాలల్లో పని చేస్తున్న 300 మంది, ఇలా సుమారు 4,500 మంది అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసే అంశం ముందుకు వచ్చేటప్పటికి ఎలక్షన్ కోడ్ రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. వీరితో బాటు ఇంకా పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న సుమారు రెండు వేల మంది కూడా రెగ్యులర్ కోసం ఎదురుచూస్తున్నారు. కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేయడం లేదని కాంట్రాక్ట్ అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రులను కలిసి తమ సమస్యలను విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. 2000లో అప్పటి టిడిపి సర్కారు హయాంలో కాంట్రాక్టు లెక్చరర్స్ వ్యవస్థకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఇప్పటికి 25 ఏళ్లు అవుతుంది. 2014లో టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో రెగ్యులరైజేషన్ హామీ ఇచ్చినప్పటికీ నెరవేర్చలేదు. 2019లో వైసిపి హామీ ఇచ్చినా అమలు కాలేదు. కాంట్రాక్ట్ లెక్చరర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు తక్షణం స్పందించి తమను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు అధ్యాపకులు కోరుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 44 ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఉన్నాయి. సుమారు 1.50 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా వీటిలో 120 మంది రెగ్యులర్ అధ్యాపకులు, 60 మంది గెస్ట్ అధ్యాపకులు ఉండగా వీరిద్దరి సంఖ్య కంటే రెట్టింపుగా 342 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పని చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం అధ్యాపకుల్లో మూడొంతు కాంట్రాక్టు సిబ్బందే ఉన్నారు. 2015 పిఆర్‌సి సిఫార్సుల ప్రకారం 2021 విద్యా సంవత్సరం నుంచి నెలకు రూ.57,100 వేతనంగా ఇస్తున్నారు. మార్చి నెల పది రోజులు మినహా ఏడాదిలో 11 నెలల 20 రోజులకు జీతాలు అందించడంతో బాటు ప్రతి ఏడాది కాంట్రాక్టు కొనసాగించేవారు. 2021-22 విద్యా సంవత్సరం నుంచి పది నెలలకే జీతాలందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విధానంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# చక్కెర తినడం మానేస్తే ఏం జరుగుతుందో తెలుసా?

## చక్కెరను వదిలేస్తే మీ శరీరంలో జరిగే మార్పులు ఇవేనట!



ఆధునిక జీవనశైలిలో చక్కెర పరమ శత్రువుగా మారింది. అనేక వ్యాధులకు అది ప్రధాన కారణమవుతోంది. అయితే, షుగర్ కంటెంట్‌ను తీసుకోవడాన్ని తగ్గిస్తే, ఆశ్చర్యకరమైన ఫలితాలు వస్తాయంటున్నారు నిపుణులు. ఈ ప్రయోజనాల కోసం నెలలు, సంవత్సరాలు నిరీక్షించాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. తీపికి కోత పెట్టిన కొద్దిరోజుల్లోనే అవి కనిపిస్తాయని వివరిస్తున్నారు. ఈ క్రమంలో చక్కెరను తీసుకోకపోవడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం! అధిక చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదని తెలుసు. అయితే, ఏదో రూపంలో దాన్ని తీసుకుంటూనే ఉంటాం. దీనివల్ల ఒబెసిటీ, ఫ్యాటీ లివర్, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బు, క్యాన్సర్ వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయంటున్నారు నిపుణులు. అధిక సుక్రోజ్ లేదా ఫ్రక్టోజ్ వినియోగం కాలేయం, అస్థిపంజర కండరాలలో ఇన్సులిన్ నిరోధకతను కలిగిస్తుందని ప్రచురించింది. షుగర్ కంటెంట్ తీసుకోవడాన్ని తగ్గించేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. అంతేకాదు, ఎక్కువ కాలం నిరీక్షించాల్సిన అవసరం లేకుండానే ఆశ్చర్యకరమైన ఫలితాలను పొందొచ్చని తెలియజేస్తున్నారు. అందులో, మూడ్ మెరుగుపడటం, చర్మ, దంత ఆరోగ్యం, విషయగ్రహణ సామర్థ్యం, క్రీడా సామర్థ్యం మెరుగుపడటం జరుగుతుందని వివరిస్తున్నారు. అటు ప్రకృతి, ఇటు వికృతి : బ్రెడ్‌లోని గ్లూకోజ్, పండ్లు, అనేక కూరగాయల్లో ఉండే ఫ్రక్టోజ్, పాలల్లోని ల్యాక్టోజ్ వంటి చక్కెరలు సహజ సిద్ధంగానే లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవి శక్తిని అందించడమే కాకుండా తీపిదనం, ఫ్లేవర్ వంటివి జోడిస్తాయంటున్నారు. తద్వారా ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు కలిగిన ఆహారాలను తినేలా మనల్ని ఆకర్షిస్తాయని తెలియజేస్తున్నారు. వాటిలోని చక్కెరలతో కలిగే నష్టాన్ని ఈ పోషకాలు తగ్గిస్తాయని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మామిడి పళ్లలో అత్యధిక స్థాయిలో సహజ సిద్ధ చక్కెరలు ఉంటాయని పేర్కొంటున్నారు. మధ్యస్థ పరిమాణం కలిగిన పండులోనే 20 గ్రాముల వరకూ ఉంటుందని వెల్లడిస్తున్నారు. అయితే, మామిడిలో ప్రొటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సి విటమిన్, ఫైబర్ ఉంటాయని అంటున్నారు. దీనివల్ల చక్కెర పరిమాణం అకస్మాత్తుగా పెరిగే పరిస్థితి ఉండదని, శక్తి ఎక్కువకాలం సాగడానికి వీలవుతుందని సూచిస్తున్నారు.

కృత్రిమ చక్కెరలను ప్రాసెసింగ్, వంట లేదా తినేటప్పుడు ఆహారం లేదా పానీయాల్లోకి చేరుస్తారు. వీటిని యాడెడ్ షుగర్స్ అంటారు. అమెరికా ఎఫ్‌డీఏ సూచనల ప్రకారం వీటిని రోజుకు 50 గ్రాములకు మించి తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అయితే 260కి పైగా వివిధ రకాల చక్కెరలు మార్కెట్?లో అందుబాటులో ఉన్నాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఆహారాన్ని నిల్వ చేయడానికి, టెక్స్?చర్?ను పెంచడానికి, తీపిని జోడించడానికి, రుచిని పెంచడానికి వీటిని వాడుతుంటారు. చాలావరకూ అనారోగ్యకరమైన అల్ట్రాప్రాసెస్డ్ ఆహారాల్లోనే వీటిని ఉపయోగిస్తుంటారు. ఇలాంటి యాడెడ్ షుగర్స్ కలిగిన ఆహారాల్లో, వాటి వల్ల తలెత్తే దుష్ప్రభావాలను తగ్గించే స్థాయిలో విటమిన్లు, ఖనిజాలు, పీచు ఉండవు.

చక్కెరను తగ్గిస్తే ఆరోగ్యంపై పడే ప్రభావం : యాడెడ్ షుగర్లపై స్వస్తి పలకడం లేదా తగ్గించడం వల్ల ఇలాంటి వ్యాధుల ముప్పు తగ్గడమే కాకుండా జీవన నాణ్యత మెరుగుపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. చక్కెర్లను తగ్గించడం వల్ల ఏజీఈలు అనే హానికరమైన పదార్థం ఉత్పత్తి తగ్గుతుందని వివరిస్తున్నారు. వార్ధక్య ప్రక్రియను వేగవంతం చేయడం, అల్జీమర్స్ వ్యాధి వంటి దీర్ఘకాల సమస్యలతో ఈ పదార్థాలకు సంబంధం ఉందంటున్నారు. చక్కెర తీసు కోవడం తగ్గించడం వల్ల అధిక బరువు, ఊబకాయం, మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుందని అధ్యయనం పేర్కొంది. ఇది దంత క్షయాలను తగ్గించడంలో కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని తెలిపింది.మెదడులో భావోద్వేగాలను నియంత్రించే రసాయనాలను చక్కెర అడ్డగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల తీపిని తగ్గిస్తే కుంగుబాటు ముప్పు తగ్గిపోతుందని తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో తీపిని తగ్గిస్తే, రక్తంలో చక్కెర స్థాయి స్థిరీకరణ చెంది, క్రీడాకారులు ఎక్కువసేపు అలసిపోకుండా రాణించగలుగుతారని వివరిస్తున్నారు. క్రోన్'స్ వ్యాధి, మల్టిపుల్ స్క్లిరోసిస్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులను నివారించడానికి లేదా చికిత్స చేయడానికి తక్కువ చక్కెర ఆహారం సహాయపడుతుందని అధ్యయనం పేర్కొంది.

# మీ చర్మతత్వాన్ని బట్టి ఫేస్ వాష్ ఎలా ఎంచుకోవాలో తెలుసా?



స్కిన్‌కేర్‌లో ఫేస్ వాష్ చాలా ముఖ్యం. ముఖాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోకపోతే.. మొటిమలు, టాన్ సమస్యలు ఎదురవుతాయి. ఫేస్‌వాష్‌తో రోజుకి రెండుసార్లు ముఖాన్ని శుభ్రం చేస్తే.. మొటిమలు, మచ్చలు, డార్క్ సర్కిల్స్, డార్క్ స్పాట్స్ వంటి సౌందర్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అయితే, చర్మతత్వాన్ని బట్టి ఫేస్ వాష్‌ను ఎంచుకోవాలని నిపుణులు అంటున్నారు. స్కిన్ టైప్ బట్టి ఫేస్‌వాష్‌ను ఎలా సెలక్ట్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

నార్మల్ చర్మం ఉన్నవారికి.. తేలికపాటి, హైడ్రేటింగ్ ఫేస్ వాష్ సరిపోతుంది. చర్మ సహజ నూనెలు తొలగిపోకుండా.. చర్మాన్ని శుభ్రపరిచే సమతుల్య పదార్థాలతో కూడిన ఫేస్‌వాష్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. జిడ్డు చర్మం ఉన్న వ్యక్తుల్లో ఆయిల్ - ఫ్రీ, ఫోమింగ్, జెల్ ఆధారిత క్లెన్సర్‌లను ఉపయోగించాలని నిపుణులు అంటున్నారు. సాలిసిలిక్ యాసిడ్, బెంజాయిల్ పెరాక్సైడ్ వంటి పదార్థాలు చర్మంలోని అదనపు నూనెలను తొలగిస్తాయి. బ్రేక్‌అవుట్‌లను నిరోధించడానికి సహాయపడతాయి.

పొడి చర్మం ఉన్నవారు చర్మంలోని తేమ కోల్పోకుండా ఉండటానికి.. హైడ్రేటింగ్, న్యూట్రియండ్ ఫేస్ వాష్ వాడాలని నిపుణులు అంటున్నారు. డ్రై స్కిన్ ఉన్నవారు హైలురోనిక్ యాసిడ్, గ్లిజరిన్, సిరామైడ్ వంటి పదార్థాలను క్లెన్సర్లు వాడాలని నిపుణులు అంటున్నారు. ఈ ప్యాక్ వేస్తే.. టాన్ తొలగి కాంతివంతమైన చర్మం మీ సొంతమవుతుంది..!

కాంబినేషన్ స్కిన్ ఉన్నవారు.. చర్మాన్ని సమతుల్యంగా ఉంచే ఫేస్‌వాష్‌ను వాడటం మేలు. చర్మాన్ని పొడిగా మార్చకుండా, అతిగా తేమగా ఉంచకుండా చేసే.. సున్నితమైన క్లెన్సర్లను ఉపయోగించండి. చర్మాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచే.. జెల్ ఆధారిత క్లెన్సర్‌లు కాంబినేషన్ స్కిన్ ఉన్నవారికి బాగా పనిచేస్తాయి. సున్నితమైన చర్మం ఉన్న వ్యక్తులు.. సువాసన లేని, హైపోఅలెర్జెనిక్ ఫేస్ వాష్‌లను ఎంచుకోవాలి. చమోమిలే, కలబంద వంటి ఓదార్పును ఇచ్చే.. పదార్థాలను ఎంచుకోవాలి.

మొటిమలు వచ్చే అవకాశం ఉన్నవారికి.. సాలిసిలిక్ యాసిడ్, బెంజాయిల్ పెరాక్సైడ్ ఉన్న ఫేస్ వాష్‌లు వాడటం మేలు. ఈ పదార్థాలు రంధ్రాలను అన్‌క్లాగ్ చేయడానికి సహాయపడతాయి, బ్రేక్‌అవుట్‌లను నిరోధించడానికి తోడ్పడతాయి.

హైపర్పిగ్మెంటేషన్ లేదా డార్క్ స్పాట్స్ ఉన్న వాళ్లు.. విటమిన్ సి లేదా నియాసినామైడ్ వంటి పదార్థాలు ఉన్న ఫేస్ వాష్‌లను ఎంచుకోవాలి. ఇవి చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచుతాయి.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నర్సీపట్నంలో వైసీపీ ప్రజా ఉద్యమం



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నంలో ప్రజా ఉద్యమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ పెట్ల ఉమాశంకర్ గణేష్ నాయకత్వం వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ "ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం పేద ప్రజలపై తీవ్ర అన్యాయం" అని అన్నారు. నర్సీపట్నం ప్రజలకు ఉచిత వైద్యం, ఉచిత వైద్య విద్య అందించే అవకాశం కూటమి ప్రభుత్వం కబళించడానికి ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు "నర్సీపట్నం మెడికల్ కాలేజీకి అనుమతులు లేవు" అని చేసిన వ్యాఖ్యలు అవగాహనలేమికి నిదర్శనమని గణేష్ తీవ్రంగా విమర్శించారు. "ఒక ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి ఇంత అవాస్తవంగా మాట్లాడటం సిగ్గుచేటు" అన్నారు. "2021లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం. 39 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మంజూరు చేయబడ్డాయి. వాటిలో అనకాపల్లి జిల్లాకు కూడా ఒక కళాశాల ఆమోదం లభించింది. అనంతరం జీవో నెం.204 (2022) ద్వారా ఆ కళాశాలను నర్సీపట్నానికి మార్చి మంజూరు చేశారు. 2023లో నాబార్డ్ ద్వారా నర్సీపట్నం ప్రభుత్వ మెడికల్ కళాశాల కోసం రూ.500 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి" అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంసి అనుమతులు ఇవ్వాలంటే మొదట రాష్ట్రం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. దానిపై ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ ప్రక్రియపై అవగాహన లేకుండా వ్యాఖ్యానించడం దారుణం" అని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, గొలుగొండ జడ్పిటిసి ఎస్వి గిరిబాబు, ఎంపీపీ జి.మణికుమారి, నాతవరం, మాకవరపాలెం, నర్సీపట్నం మండలాల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఢిల్లీ పేలుళ్లపై దర్యాప్తు ముమ్మరం



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్ళ దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ ఘటనకు సంబంధించి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ వివిధ ప్రాంతాల్లో ముగ్గురు వైద్యులను అదుపులోకి తీసుకుంది. పేలుడు జరిగిన కారులోని వ్యక్తిని పుల్వామా నివాసి డాక్టర్ ఉమర్‌గా భావిస్తున్నామని ప్రభుత్వ వర్గాలు మీడియాకు తెలిపాయి. ఢిల్లీ పోలీసులు యుఎపిఎ కింద, పేలుళ్ళ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంతో దర్యాప్తు బాధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు అప్పగించారు. కాగా నిన్నటి ఘటనలో మృతుల సంఖ్య 13కి చేరుకుంది. ఢిల్లీలోని వివిధ ఆసుపత్రుల వద్ద బాధితుల బంధువుల రోదనలతో పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. బూటన్ రాజు జన్మదిన సంబరాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేలుళ్ల ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ దారుణానికి బాధ్యులైన వారిని, కుట్ర పన్నిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం స్పష్టం చేశారు. మరోవైపు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికి రెండుసార్లు ఉన్నతస్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని కోణాల్లో నుండి దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. బాధితులకు రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు. దర్యాప్తు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ఫరీదాబాద్ అల్ ఫలా యూనివర్శిటీ నుండి మరో ముగ్గురు డాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. వారిని ముజామ్మిల్ షకీల్, ఉమర్ మహ్మద్, షాహీన్ షాహిద్‌లుగా గుర్తించారు. వీరిలో షాహిన్ లక్నోకు చెందిన వ్యక్తి కాగా మిగిలిన ఇద్దరు కాశ్మీర్‌కు చెందినవారు. వీరు ముగ్గురు కూడా ఫరీదాబాద్ ఆస్పత్రిలోనే పనిచేస్తున్నారని దర్యాప్తు అధికారులు గుర్తించారు. పైగా యూనివర్శిటీ కమ్ ఆస్పత్రి అయిన ఆ సెంటర్‌లో వీరు సీనియర్ డాక్టర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఫరీదాబాద్‌లో 2900కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న కేసులో ముజామ్మిల్ పేరు బయటకు వచ్చింది. ఫరీదాబాద్‌లో ముజామ్మిల్ అద్దెకు తీసుకున్న రెండు గదుల నుండి వీటిని స్వాధీనం చేసుకున్నారు. నిజానికి ముజామ్మిల్ యూనివర్శిటీ కేంపస్‌లోనే వుంటున్నా ఈ గదులు అద్దెకు తీసుకున్నాడు. పైగా ముజామ్మిల్ సహచరునికి చెందిన కారు నుండి రైఫిల్స్, మందుగుండు సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. జైషే మహ్మద్ మహిళా విభాగానికి భారత్‌లో ఒక బ్రాంచిని ఏర్పాటు చేసే బాధ్యతను షాహిన్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. ఎర్రకోట మెట్రో స్టేషన్‌ను బుధవారం కూడా మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. పేలుళ్ళ నేపథ్యంలో భారత్-నేపాల్ సరిహద్దు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీ ఆత్మాహుతి దాడి అనుమానితుడుగా భావిస్తున్న డాక్టర్ ఉమర్ ఈ ఘటనకు ముందు మూడు రోజులుగా తన ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసుకుని అజ్ఞాతంలో వున్నట్లు తెలుస్తోంది. పేలుడు జరిగిన ఐ 20 కారును చివరిగా కొనుగోలు చేసిన వ్యక్తి కూడా తనే అని అనుమానిస్తున్నారు. ఈ కారు ఉమర్ చేతికి రావడానికి ముందుగా అనేక చేతులు మారింది. ఈ పేలుడులో ఉపయోగించిన పేలుడు పదార్థాలు ఏమిటనేది తెలుసుకోవడానికి ఫోరెన్సిక్ నివేదిక కోసం వేచి వున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫరీదాబాద్‌లో పెద్దమొత్తంలో దొరికిన పేలుడు పదార్థాలకు, ఢిల్లీ పేలుడుకు సంబంధం వుందని భావిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఎర్ర కోట సమీపంలో జరిగిన పేలుళ్ళలో వాడింది అమ్మోనియం నైట్రేట్, ఇంధన ఆయిల్, డెటొనేటర్లు అయి వుండొచ్చునని ప్రాథమిక నిర్ధారణలను బట్టి తెలుస్తోందని పోలీసులు చెబుతున్నారు.

అనంతరం జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. 65 లొకేషన్స్‌లో 226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద పారామిలిటరీ బలగాల బందోబస్తు ఉంటుందన్నారు. అలాగే.. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసుల బందోబస్తు ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధన ఉల్లంఘన కేసులు 27 నమోదయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు రూ. 3 కోట్ల 60 లక్షల నగదు పట్టుకున్నట్లు వెల్లడించారు. 230 మంది రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ చేసినట్లు సీపీ తఫ్సీర్ ఇక్బాల్ స్పష్టం చేశారు.




# ఐపీఎల్ 2026 మినీ వేలంపై ఊహాగానాలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ కోసం రంగం సిద్ధమవుతోంది. డిసెంబర్ మూడో వారంలో మినీ వేలం జరగనున్న నేపథ్యంలో, ఫ్రాంఛైజీలు తమ జట్లను పునర్వ్యవస్థీకరించే పనిలో పడ్డాయి. నిబంధనల ప్రకారం, తాము అట్టిపెట్టుకునే (రిటైన్), విడుదల చేసే (రిలీజ్) ఆటగాళ్ల జాబితాను నవంబర్ 15వ తేదీలోగా బీసీసీఐకి సమర్పించాల్సి ఉంది. ఈ గడువు సమీపిస్తుండటంతో, ఏ జట్టు ఎవరిని ఉంచుకుంటుంది, ఎవరిని వేలంలోకి వదిలేస్తుంది అనే దానిపై క్రికెట్ వర్గాల్లో, సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది.

ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం, పలు ఫ్రాంఛైజీలు కొందరు స్టార్ ఆటగాళ్లను సైతం విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సర్దుబాట్లు, ట్రేడింగ్ అవకాశాలు, గత సీజన్‌లో ఆటగాళ్ల ప్రదర్శన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఫ్రాంఛైజీలు ఈ కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

**వివిధ జట్లు విడుదల చేసే అవకాశం ఉన్న ఆటగాళ్ల వివరాలు (అంచనా)**

సన్‌రైజర్స్ హైదరాబాద్ : ఇషాన్ కిషన్, మహ్మద్ షమి, ఆడమ్ జంపా, హర్షల్ పటేల్ వంటి కీలక ఆటగాళ్లను వదులుకోవచ్చని వార్తలు వస్తున్నాయి.

పంజాబ్ కింగ్స్: గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, లాకీ ఫెర్గూసన్ వంటి పలువురు స్టార్లను రిలీజ్ చేసి, తమ పర్స్‌ను భారీగా పెంచుకోవాలని పంజాబ్ భావిస్తున్నట్లు సమాచారం.

గుజరాత్ టైటాన్స్: అందరినీ ఆశ్చర్యపరుస్తూ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్‌ను గుజరాత్ విడుదల చేయవచ్చనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.

ముంబయి ఇండియన్స్: గాయాలతో సతమతమవుతున్న దీపక్ చాహర్‌ను ముంబయి వదులుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: విధ్వంసకర ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌తో పాటు దేవ్‌దత్ పడిక్కల్‌ను కూడా ఆర్సీబీ రిలీజ్ చేయవచ్చు.

చెన్నై సూపర్ కింగ్స్ : రవిచంద్రన్ అశ్విన్ (రిటైర్మెంట్), డెవాన్ కాన్వే, విజయ్ శంకర్‌లను సీఎస్‌కే తమ జాబితా నుంచి తొలగించనుంది.

ఢిల్లీ క్యాపిటల్స్ : ఫాఫ్ డుప్లెసిస్, టి. నటరాజన్, మోహిత్ శర్మ వంటి ఆటగాళ్లను ఢిల్లీ విడుదల చేసే అవకాశం ఉంది.

కోల్‌కతా నైట్ రైడర్స్ : భారీ ధరకు కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్, క్వింటన్ డికాక్‌లను కేకేఆర్ వదులుకోవచ్చని తెలుస్తోంది.

రాజస్థాన్ రాయల్స్ : పవర్ హిట్టర్ షిమ్రాన్ హెట్‌మయర్‌ను వదులుకోవాలని రాజస్థాన్ యోచిస్తున్నట్లు సమాచారం.

లక్నో సూపర్ జెయింట్స్ : అబ్దుల్ సమద్, షామార్ జోసెఫ్ వంటి ఆటగాళ్లను లక్నో రిలీజ్ జాబితాలో చేర్చింది.

అయితే, ఈ జాబితా కేవలం ప్రస్తుతం క్రీడా వర్గాల్లో జరుగుతున్న ప్రచారం, ఊహాగానాల ఆధారంగా రూపొందించింది మాత్రమేనని గమనించాలి. ఫ్రాంఛైజీలు సమర్పించే అధికారిక జాబితాలు నవంబర్ 15 తర్వాతే వెలువడతాయి. ట్రేడింగ్ విండో కూడా అందుబాటులో ఉండటంతో చివరి నిమిషంలో మార్పులు జరిగే ఆస్కారం ఉంది. ఏదేమైనా, ఈ మినీ వేలం అభిమానులకు మరింత వినోదాన్ని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.

# దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు సిద్ధమవుతున్న టీమిండియా



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) టైటిల్ విజేత దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు టీమిండియా సిద్ధమవుతోంది. ఆస్ట్రేలియా పర్యటనలో టి20 సిరీస్‌లో నిరాశపరిచిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సుదీర్ఘ ఫార్మాట్‌లో భారీ స్కోర్లు చేయా లనే పట్టుదలతో ఉన్నాడు. దీంతో బుధవారం ఉదయం సహచరుల కంటే ముందే నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్‌తో చెమటోడ్చాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ కూడా బ్యాటింగ్ సాధన చేశాడు. బుమ్రా, సిరాజ్, కుల్దీప్, జడేజా, సుందర్ బౌలింగ్ ప్రాక్టీస్ చేయగా.. మిగిలిన వారు పిచ్ స్వభావాన్ని పరిశీలించారు. కరోనా తర్వాత ఈడెన్స్‌లో ఒక టెస్ట్ జరగడం ఇదే తొలిసారి. దాంతో.. అభిమానులు భారీగా స్టేడియానికి తరలివచ్చే అవకాశముంది. రెండో దఫా బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సౌరవ్ గంగూలీ మ్యాచ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాడు. తొలి టెస్టుకు మరో రెండు రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ పిచ్‌ను కోచ్ గంభీర్‌తో కలిసి గిల్ పరిశీలించాడు. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో క్లీన్‌స్వీప్ తర్వాత మళ్లీ విజయాల బాట పట్టాలని టీమిండియా దృఢ సంకల్పంతో ఉంది. డబ్ల్యుటిసి తొలి పోరులో ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ సమం చేసిన శుభ్‌మన్ గిల్ బృందం.. వెస్టిండీస్‌పై క్లీన్‌స్వీప్ చేసి డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. ఇక తెంబా బవుమా నేతృత్వంలోని పటిష్టమైన సఫారీల జట్టుకు చెక్ పెడితే సమీకరణాలు మారనున్నాయి. భారత్, దక్షిణాఫ్రికాల జట్ల మధ్య నవంబర్ 14న ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టెస్టు ప్రారంభం కానుంది.




## అల్లరి నరేశ్ కొత్త చిత్రం

# '12ఏ రైల్వే కాలనీ'



కామెడీ చిత్రాలతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన నటుడు అల్లరి నరేశ్, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారారు. డిఫరెంట్ జానర్లో ఆయన తన కెరీర్‌లో తొలిసారిగా నటిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ '12ఏ రైల్వే కాలనీ'. ఈ సినిమా ట్రైలర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో ఘనంగా విడుదల చేశారు. నవంబర్ 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, వైవా హర్ష కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'పొలి మేర' సిరీస్‌తో సంచలనం సృష్టిం చిన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభా షణలు అందిస్తూ షోరన్నర్‌గా వ్యవహరించడం విశేషం.

ట్రైలర్ విడుదల కార్యక్రమంలో అల్లరి నరేశ్ మాట్లాడుతూ ఆసక్తికర విష యాలు పం చు కున్నారు. "'నా సామిరంగ' తర్వాత నిర్మాత శ్రీని వాస చిట్టూరి గారితో ఓ మంచి కథతో సినిమా చేద్దామనుకున్నాం. ఆరు నెలలు ఎన్నో కథలు విన్నాక, అనిల్ విశ్వనాథ్ చెప్పిన కథ బాగా నచ్చింది. ఇది మల్టీ లేయర్డ్ సబ్జెక్ట్. నా కెరీర్‌లో కామెడీ, సీరియస్ సినిమాలు చేశాను కానీ, పూర్తిస్థాయి సస్పెన్స్ థ్రిల్లర్ చేయడం ఇదే మొదటిసారి" అని తెలిపారు. సినిమా చిత్రీకరణ కేవలం 41 రోజుల్లోనే పూర్తి చేశామని, సినిమాటోగ్రాఫర్ రమేశ్ పనితనం అద్భుతమని ప్రశంసించారు. "ఎక్కువ భాగం ఒకే ఇంట్లో షూట్ చేశాం. ఒక గదిలో సీన్ జరుగుతుంటే, మరో గదిలో తర్వాతి సీన్‌కు సిద్ధం చేసేవారు. నా కెరీర్‌కు బెస్ట్ సాంగ్స్ ఇచ్చిన భీమ్స్ ఈ సినిమాకు కూడా అద్భుతమైన సంగీతం అందించారు" అని నరేశ్ వివరించారు. ఈ సినిమాలో అసలు విలన్ ఎవరనేది చివరి వరకు ప్రేక్షకులకు అర్థం కాదని, అదే ఈ సినిమా ప్రత్యేకత అని నరేశ్ అన్నారు. విడుదలైన ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతూ సినిమాపై అంచనాలను పెంచుతోందన్నారు.

## 14న థియేటర్లలోకి రానున్న

# 'సంతాన ప్రాప్తిరస్తు'



యువ హీరో విక్రాంత్, నటి చాందినీ చౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'. నవంబర్ 14న థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమా నుంచి 'మరి మరి..' అంటూ సాగే ఓ ఎమోషనల్ లిరికల్ సాంగ్‌ను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పాట సంగీత ప్రియులను ఆకట్టుకుంటూ, సినిమాపై ఆసక్తిని పెంచు తోంది. ప్రముఖ గాయకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ పాటను ఎంతో భావోద్వేగంగా ఆలపించారు. సునీల్ కశ్యప్ స్వరపరిచిన ఈ గీతానికి ఉమా వంగూరి సాహిత్యం అందిం చారు. ప్రాణంగా ప్రేమించిన భార్యతో ఎడబాటు కారణంగా భర్త పడే వేదనను ఈ పాటలో హృద్యంగా చూపించారు. విక్రాంత్ నటన, పాటలోని సాహిత్యం ప్రేక్షకులను కదిలించేలా ఉన్నాయి. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు షేక్ దావూద్ జి స్క్రీన్ ప్లే అందించారు. మధుర ఎంట ర్టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్లపై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మి స్తున్నారు. ఇప్పటికే విడు దలైన టీజర్, పోస్టర్లకు మంచి స్పందన లభిం చగా, ఇప్పుడు ఈ 'మరి మరి..' పాటతో సినిమా ప్రమోషన్లు మరింత ఊపందుకున్నాయి. ఓ సున్నితమైన అంశాన్ని వినో దాత్మకంగా తెర కెక్కించిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచ నాలు నెల కొన్నాయి.






# 'కాంత' విజయం సాధిస్తుంది

# భాగ్యశ్రీ బోర్సే



'కాంత' చిత్రంలో కుమారి పాత్ర చేయడం నా అదృష్టం. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన చిత్రం. రెగ్యులర్ హీరోయిన్ తరహాలో కాకుండా ఇందులో నటనా ప్రాధాన్యమైన పాత్ర దక్కింది' అని కథానాయిక భాగ్యశ్రీ బోర్సే అన్నారు. దుల్కర్ సల్మాన్ , భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన చిత్రమిది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్‌తో కలసి రానా నిర్మించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సినిమా విశేషాలను భాగ్యశ్రీ బోర్సే మీడియాతో పంచుకున్నారు. కెరీర్ ఆరంభంలోనే నాకు కుమారి లాంటి మంచి పాత్ర దొరికినందుకు ఆనందంగా ఉంది.'కాంత' చిత్రంలో నటిగా నాకు సవాల్ విసిరే పాత్రను పోషించాను. 1960ల నాటి నేపథ్యం కావడంతో నా పాత్ర కోసం చాలా సన్నద్ధమవ్వాల్సి వచ్చింది.

చాలా కష్టమనిపించింది. శ్రీదేవి, సావిత్రి నటించిన పాత సినిమాలు చూశాను. వారి నటన స్ఫూర్తిగా కుమారి పాత్రను నాదైన శైలిలో ఆవిష్కరించేందుకు ప్రయత్నించాను. నేను ఇండస్ట్రీలోకి వచ్చాక తొలిసారి విన్న కథ ఇదే. అయితే చిత్రీకరణలో జాప్యం వల్ల నేను నటించిన ఇతర చిత్రాలు ముందు విడుదలయ్యాయి. దుల్కర్ సల్మాన్, రానాతో నటించడం మరింత ఆనందాన్నిచ్చిందని, దర్శకుడు నా పాత్రను తీర్చిదిద్దిన విధానం అద్భుతంగా ఉంటుందన్నారు. ఇదిలాఉంటే .. ఈ భామ ఎనర్జిటిక్ స్టార్ ఉస్తాద్ రామ్ పోతినేనితో కలసి నటించిన ఆంధ్రా కింగ్ తాలుఖా సినిమా సైతం ఈ నెలలోనే థియేటర్లకు రానుంది. దీంతో రెండు చిత్రాలు ఒకే నెలలో వారాల వ్యవధిలోనే ప్రేక్షకుల ఎదుటకు వస్తుండడంతో భాగ్య శ్రీతో పాటు ఫ్యాన్స్ సినిమాలపై మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఈ ముద్దుగుమ్మ నటించిన మిస్టర్ బచ్చన్, కింగ్‌డమ్ సినిమాలు అంతగా విజయం సాధించక పోవడంతో ఇప్పుడు ఈ రెండు చిత్రాలు భాగ్యంకు నవంబర్ పరీక్షగా మారిందనడంలో సందేహం లేదు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**